Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 96
పేజీలు : 3
మంగళవారం, డిసెంబర్ 09, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## గ్రానైట్ ద్వారా వేల కుటుంబాలకు జీవనోపాధి

### - కాలుష్యం నివారణ జాగ్రతలు చేపట్టాలి

### -పరిశీలించి అవసరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్

**టీ మీడియా,డిసెంబర్ 8,ఖమ్మం:**గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, త్వరలోనే పరిశ్రమ ప్రతినిధులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక ఖానాపురం లోని ఇండస్ట్రియల్ కాలనీ గ్రానైట్ పారిశ్రామిక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశ్రమల స్థితిగతులను, పరిస్థితులను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. పలు గ్రానైట్ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి, ప్రాసెసింగ్ పనులపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో కలెక్టర్ సంభాషిస్తూ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. విద్యుత్ ఛార్జీలు, ఎగుమతి సమస్యలు, మార్కెట్ డిమాండ్ తగ్గుదల, ముడి సామగ్రి రవాణా వ్యయాల పెరుగుదల వంటి పలు అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రానైట్ పరిశ్రమకు పునరుద్ధరణ మార్గాలు చూపించే దిశగా ప్రభుత్వం తరుపున అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామన్నారు. పరిశ్రమల విస్తరింపు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలను అవసరమైన సహకారం అందించడానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పరిశ్రమల్లో నైపుణ్య అభివృద్ధి, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ జిల్లాలో వేలాది మంది కుటుంబాల జీవన ఆధారమని, పరిశ్రమ సమస్యలను

మిగతా 3లో

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్




**టీ మీడియా,డిసెంబర్ 8,ఖమ్మం:**ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం న్యాయ సేవా సదన్ చైర్మన్ జీ. రాజగోపాల్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం సోమవారం న్యాయ సేవా సదన్ లో ఇంచార్జ్ కార్యదర్శి ఎం. కల్పన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు, దీనిలో రాజీ పడదగిన అన్ని క్రిమినల్, మోటార్ ప్రమాద, చెక్ బౌన్స్, బ్యాంక్, మనోవర్తి కేసులు, సివిల్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరిస్తారని, ఈ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. మోటర్ ప్రమాద కేసులలో ఇన్సూరెన్స్ కంపెనీలు మానవతా కోణంలో ఆలోచించి త్వరితగతిన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. కక్షిదారుల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా శాశ్వత అంతిమ పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించాలన్నారు. సివిల్ కేసులలో రాజీ పడడం ద్వారా చెల్లించినటువంటి కోర్టు ఫీజులు సైతం తిరిగి పొందవచ్చు అన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమమని ఇందులో పరిష్కరించుకుంటే అప్పిలుకు వెళ్లే అవకాశం కూడా లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టం న్యాయంపై అవగాహన లేనివారికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరుపక్షాలు గెలుపొందినట్లే అన్నారు. 695 క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు 450, బ్యాంకు కేసులు 100, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు 150, మోటర్ ప్రమాద కేసులో 180, సివిల్ దావాలు 295, ఇతర కేసులు 2000 ఇప్పటి వరకు గుర్తించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు న్యాయమూర్తి వెంపటి అపర?, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు గంగాధర్, సీత రామారావు, రాము, గుప్తా, పోలీసులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### తాతా మధును విమర్శించే

## నైతిక హక్కు నీకెక్కడిది..?

### -బీఆర్ఎస్ నేత రావులపల్లి

**టీ మీడియా,డిసెంబర్ 8,భద్రాచలం:** ఎమ్మెల్సీ తాత మధును విమర్శించే నైతిక హక్కు, స్థాయి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌ది కాదని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశంలో తాతా మధుపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో సోమవారం భద్రాచలంలో రాంప్రసాద్ మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పి ఓట్లు అడిగితే గౌరవంగా ఉంటుందన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీలో తిరుగుతూ ఇక్కడ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి మద్దతిస్తూ ప్రచారంలో పాల్గొంటున్నాడు. కానీ హైదరాబాద్‌లో మాత్రం తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అంటూ అబద్ధాలాడుతూ ఎవరిని మోసం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తాతా మధు కష్టంతో గెలిచిన తెల్లం వెంకట్రావు

మిగతా 3లో

## ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం



### గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు

### త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు

### టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

**టీ మీడియా,డిసెంబర్ 8,ఖమ్మం:**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర?యించినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి



టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్,

మిగతా 2లో



## అక్రమ నగదు,మద్యంఅరికట్టాలి

### చెక్పోస్టు ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా,డిసెంబర్ 8, భద్రాచలం:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెయన్స్ టీం చెక్పోస్టును తనిఖీ చేశారు.చెక్పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందరరేగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిరరేయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్బంగా ఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న లాల్

**టీ మీడియా,డిసెంబర్ 8, అశ్వాపురం, :** మేజర్ పంచాయతీ అయిన అశ్వాపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్ధి బానోతు సదర్ లాల్ ప్రచారం లో తన దైన స్టయిల్లో దూసుకుపోతున్నారు, ఈ రోజు అశ్వాపురం కేంద్రంలోని ప్రధాన రహదారి మరియు ప్రతీ



వీధిల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రతీ వీధి తిరిగి వాళ్ళ సమస్యలను తెలుసుకొని ,మీ సమస్యలకు పరిష్కారం నా గెలుపు అని అభ్యర్ధిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు తుళ్లూరి ప్రకాష్ రావు,మోరవినేని చంద్రకళ, వేములపల్లి హాషిత,కొమరం కౌసల్య,గుర్రం త్రివేణి,నూకల లింగయ్య,సవలం అనిల్,కొమరం కౌసల్య, కొరస ముత్తమ్మ,చిక్క పద్మ,చింతల అనుపమ,కాంగ్రెస్ నాయకులు షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు,తాడబోయిన వెంకటేశ్వర్లు,వలబోజు మురళీక ృష?,దాసరి భిక్షం,కడారి నగేష్,చింతల హరీష్,టీడీపీ నాయకులు వాసు,గద్దే శ్రేనివాసరావు,మల్లెల రాము,కోర్లకుంట శ్రీనివాసరావు,యువజన నాయకులు అక్కినపల్లి రమేష్,ముంత ప్రవీణ్,ఇలాసాగరపు వరప్రసాద్,చుంచు ప్రదీప్, మరియు నరంధాసు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలి

## : -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా , డిసెంబర్ 8 , పాల్వంచ**

జిల్లాలోని సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.






## నిరంతర ప్రచారంలో సదర్ లాల్

### -మార్నింగ్ వాక్ తో ప్రారంభం

**టీ మీడియా, డిసెంబర్ 8 , అశ్వాపురం :** అశ్వాపురం మండలంలో పంచాయతీ ఎన్నికలు సందరరేగా చవిటిగూడెంలో విస్త ృత ప్రచారం.పగలు రేయి తేడా లేకుండా ప్రచారంలో దూసుకుపోతున్న తెలుగు దేశం పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్ధి బానోత్ సదర్ లాల్ మరియు నాలుగు,ఐదు,ఆరు వార్డు సభ్యులు తుళ్లూరి ప్రకాష్ రావు, కొర్స ముత్తమ్మ, నూకల లింగయ్య,ఈ సందర్భంగా చవిటిగూడెం వీధుల్లో తిరుగుతూ ప్రజల ఓట్లు అభ్యర్ధిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,నాయకులు షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు, తాడబోయిన వెంకటేశ్వర్లు, వలబోజు మురళీక ృష?,కడారి నగేష్,దాసరి భిక్షం, టీ డీ పి వాసు, మల్లెల రాము,కోర్లకుంట శ్రీనివాసవరావు,ఇలాసాగర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## డివైడర్ నిర్మాణ పనుల్లో జాగ్రత్తలు తీసుకోండి

### మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం

**టి మీడియా , డిసెంబర్8 , ఖమ్మం రూరల్:** జలగం నగర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు నిర్మాణం చేపడుతున్న డివైడర్ పనుల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ నాయకుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్ద తండాలోని ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కంకర, ఇసుక కుప్పలు రోడ్డుపై పోసి అలాగే వదిలేయడంతో రాత్రిపూట వాహనదారులు ప్రమాదాలకు లోనై తీవ్ర గాయాలు పాలవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తక్షణమే తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఘనపరపు ఉపేందర్ మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. దీవించండి

### ఎమ్మెల్యే డా.మురళి నాయక్

**టి మీడియా, డిసెంబర్8 ,నెల్లికుదురు:** ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం,కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు బస్సు ఫ్రీ వంటి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి దీవించాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని మేచరాజుపల్లి,ఎర్రబెల్లి గూడెం,రత్తిరాం తండా, రామన్నగూడెం,జామ తండా, హనుమాన్ నగర్ తండా,రాజుల కొత్తపల్లి,నైనాల, నెల్లికుదురు,బ్రాహ్మణ కొత్తపల్లి,రావిరాల,మదనతుర్తి, శ్రీ రామగిరి,బంజర, నరసింహుల గూడెం,ఆలేరు, వావిలాల గ్రామాల సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే సోమవారం డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్ తో కలిసి ప్రచారం లో పాల్గొన్నారు. సంక్షేమం అభివ ృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళ వంటివని గ్రామాల అభివ ృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సత్వర అభివ ృద్ధికి సర్పంచు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,సత్యపాల్ రెడ్డి,బాలాజీ,హెచ్చు వెంకటేశ్వర్లు,లక్ష్మారెడ్డి జిల్లా మండల నాయకులతో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా బానోత్ లక్ష్మా

**టీ మీడియా,డిసెంబర్ 8,టేకులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు బానోత్ లక్ష్మా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. జిల్లా స్థాయిలో రెండోసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడంపై బానోత్ లక్ష్మా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయో వ ృద్ధుల, వికలాంగుల అభివ ృద్ధి అధికారి లేనినా, జిల్లా భవిత కో ఆర్డినేటర్ సైదులు పాల్గొన్నారు.



## సోలార్ ప్లాంట్లలో సేఫ్టీ ఇన్స్పెక్షన్

**టీ మీడియా,డిసెంబర్ 8,రామవరం :** సింగరేణి సంస్థలో 56వ యాన్యువల్ సేఫ్టీ ఫోర్ట్నైట్%--%2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని పెనుబల్లి సోలార్ ప్లాంట్, రామవరంసోలార్ ప్లాంట్లను సేఫ్టీ ఇన్స్పెక్షన్ టీం పరిశీలించింది. ఈ ఇన్స్పెక్షన్కు సేఫ్టీ టీం కన్వీనర్ కె.శ్రీనివాసులు, జీఎం నాయకత్వం వహించారు. సభ్యులుగా పి.శ్రీనివాసరెడ్డి పాలిటెక్నిక్, పి.నాగేశ్వరరావు కొత్తగూడెం ఏరియా నుంచి ఏజీఎం సూర్యనారాయణ రాజు, ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా వర్క్షాప్ హెచ్ఓడీ జే.క్రిస్టాఫర్, సోలార్ ప్లాంట్ ఇన్చార్జి బి.శంకర్ , వర్క్షాప్ ఇంజినీర్ టి.అనిల్, ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్ పాషా, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఎం.మధు క ృష? పాల్గొన్నారు.సేఫ్టీ టీం సోలార్ ప్లాంట్లలోని పవర్ జనరేషన్ విధానం, పరికరాల నిర్వహణ, ప్రతి పనిలో %హాఉూ, రావీూ% అమలు స్థితి వంటి కీలక అంశాలను అడిగి తెలుసుకుంది. అనంతరం యంత్ర పరికరాలను క్షుణ?ంగా పరిశీలించి, ప్లాంట్ సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించింది. సేఫ్టీ టీం అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన టెక్నీషియన్కు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భాను ప్రకాశ్, వీర ఆంజనేయులు, రమణ, మౌనిక్, కిశోర్, మురళిక ృష?, టెక్నీషియన్లు శివరాం, రాజశేఖర్, సాయికిరణ్, కనకరాజు, దినకర్, విలియం, శేఖర్ పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉద్యోగాలు

### మోసం చేసిని ఇద్దరికి జైలు

**టీ మీడియా,డిసెంబర్ 8,ఇల్లెందు :** సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో న్యాయస్థానం ఇద్దరు వ్యక్తులకు మూడేండ్ల జైలు శిక్ష విధించింది. ఈ సంఘటన ఇల్లెందులో చోటుచేసుకుంది. 2016లో సిలువేరు సదానందం, సిలువేరు రమేశ్/మచ్చ వెంకన్న అను ఇద్దరు సింగరేణి కాలరీస్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని నమ్మించి డబ్బులు వసూలు చేశారు. ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు తిరిగి అడగడంతో చంపుతామని వారిని బెదిరించారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. విచారణలో సదరు వ్యక్తులు దోషులుగా తేలడంతో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇల్లెందు డి.కీర్తి చంద్రిక రెడ్డి మూడేండ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసులో ప్రాసిక్యూషన్ తరపున నర్సింగ్ అనిల్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు.

## ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

అంతోటి శ్రీనివాస్, నానబాల రామక ృష?, వందనపు సామ్రాట్లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సత్తుపల్లి కి చెందిన సీనియర్ రిపోర్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ మ ృతికి సంతాపం ప్రకటించారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సూర్యాపేట కమిటీ బాధ్యులు పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్టులు రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

